అడినల్ కలెక్టర్లను కలిసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

అడిషనల్ కలెక్టర్ బీఎస్ లతతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల క లెక్టరేట్, జనవరి 5 : జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ టీఎస్ దివాకరను శుక్రవారం వారి చాంబర్లలో వేర్వేరుగా కలిశారు. జగిత్యాల నియోజక వర్గంలో అభివృద్ధి పనుల గురించి వారితో చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

కేటీఆర్‌ను కలిసిన వేములవాడ నాయకులు

హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు

మేడిపల్లి, జనవరి 5 : హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావును వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ ఎన్నికల గురించి చర్చించారు. ఇక్కడ మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి ఉన్నారు.

విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

కోరుట్ల రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్ వద్ద విద్యార్థులు, అధ్యాపకులు

కోరుట్ల, జనవరి 5: పట్టణంలోని రైజింగ్ స్కూల్ విద్యార్థులు శుక్రవారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా స్థానిక రైల్వే స్టేషన్, పోస్ట్ ఆఫీస్‌ను సందర్శించారు. ఇక్కడ కర స్పాండెంట్ రాజేంద్రప్రసాద్, డైరెక్టర్ లిఖిత, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఆడెపు శంకరయ్య, S/o. రాజు, R/o. శ్రీరాంనగర్, జగిత్యాల టౌన్ & జిల్లా గారు జగిత్యాల టౌన్‌లోని మార్కెట్ వెనుకాల కూలగొట్టి నేలమట్టం చేసిన ఇల్లు నెం. 1-6-209, విస్తీర్ణం: 210.58 చ.గ.లలో గృహ నిర్మాణం చేయుటకు లోను నిమిత్తము నా క్లయింటు "LIC HOUSING FINANCE LTD" కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ ఆడెపు శంకరయ్య గారు ఇట్టి ప్రాపర్టీని ఆడెపు లింగం, S/o. రాజు, R/o. మార్కెట్ వెనుక, జగిత్యాల టౌన్ & జిల్లా గారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 4799/2013 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 3298/1979 పోయినదని ఆడెపు శంకరయ్య గారు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజుపై గాని లేదా పై ప్రాపర్టీపై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాతపూర్వక ఆధారాలతో (15) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో LIC HOUSING FINANCE LTD కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రోసీడు కాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్,** అడ్వకేట్ TS/138/1995
ఫ్లాట్ నెం. 303, శ్రీ సాయి ఎవెన్యూ, ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777 / 91414 99999

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

PLOT FOR SALE

★Residential Plot 2250 Sq. yards for Sale in Prime Residential Area at Near SRR College, Jagityal Road, Karimnagar Town. Ph: 9703544199.
NT-319319

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

'నకిలీ నిఖానామా' పై ఫిర్యాదు

కోరుట్ల, జనవరి 5: నకిలీ నిఖానామా సర్టిఫికెట్ సృష్టించి తన భర్త బెదిరిస్తున్నాడని జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన ఓ మహిళ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీఐ ప్రవీణ్‌కుమార్ వివరాల ప్రకారం.. కోరుట్ల పట్టణానికి చెందిన షహీద్ నదీన్‌తో ఫర్‌హీన్ సుల్తానాకు పన్నెండేళ్ల క్రితం వివాహం కాగా, వీరికి ఇద్దరు సంతానం. షహీద్ నదీన్ మరో పెండ్లి చేసుకోగా, ఫర్‌హీన్ సుల్తానా పోలీసులను ఆశ్రయించడంతో అతడిపై కేసు నమోదైంది. ఇటీవల తన భర్త రెండో వివాహాన్నే మొదటి వివాహంగా నకిలీ నిఖా నామా డాక్యుమెంట్ సృష్టించి, తనను డబ్బులు ఇవ్వాలని బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మూగ జీవాలకు వైద్య సేవలు

పెగడపల్లి, జనవరి 5: మూగ జీవాలకు వైద్య సేవలు సక్రమంగా అందించాలని జిల్లా పశువైద్యాధికారి వేణుగోపాల్‌రావు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పశువైద్యశాలను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. మండలంలో పశువుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, మరో మూడు పశు వైద్య ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించనున్నట్లు వివరించారు. మండల పశువైద్యాధికారి శ్రీకాంత్, వెటర్నరీ అసిస్టెంట్ సంతోష్ ఉన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి

సారంగాపూర్, జనవరి 5: సీపీఎస్ రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుకోవెల శ్యామ్ అన్నారు. శుక్రవారం సారంగాపూర్, బీర్‌పూర్ మండాల్లోని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు.

బీట్‌లో ధాన్యం కొనుగోళ్లు

జగిత్యాల టౌన్, జనవరి 5 : జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించినట్లు మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. మక్కలకు క్వింటాలుకు రూ. 2,166 ధర పలికిందన్నారు. ఎంటీయూ 1010 రకం ధాన్యానికి రూ. 1,950 నుంచి 2068, హెచ్ ఎంటీ రూ. 2,851 నుంచి 2,851, జైశ్రీరాంనకు రూ. 3,025 ధర లభించినట్లు వివరించారు.

హామీలన్నీ అమలు చేస్తాం

- ఆరు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలి
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి : మాట్లాడుతున్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి/ధర్మపురి రూరల్, జనవరి5: ఎన్నికల హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ధర్మపురి మండలం జైన, దొంతాపూర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో కలెక్టర్ యాస్మిన్‌బాషాతో కలిసి మాట్లాడారు. ఆరు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుకు రసీదు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చిన ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎంపీపీ చిట్టిబాబు, సర్పంచులు మహేశ్, రామ్‌చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర డివైడర్లను తొలగించండి..

ధర్మపురి, జనవరి 5: ధర్మపురి పట్టణంలో ప్రమాదకరంగా ఉన్న డివైడర్లను వెంటనే తొలగించాలని సంబంధింత శాఖ అధికారులను ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం ధర్మపురిలోని కూడళ్లను పరిశీలించారు. వివేకానంద కూడలి వద్ద ప్రమాదకరంగా మారిన డివైడర్లకు సంబంధించి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రమాదకరంగా మారిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

ఆదమరిస్తే అంతేమరి!

- ప్రమాదకరంగా వంతెన

మెట్‌పల్లి: అదుపు తప్పి ఒర్రెలో పడిన ఇసుక లారీ

మెట్‌పల్లి,జనవరి 5: వెంకట్రావుపేట శివారులో 63వ జాతీయ రహదారిపై మైనార్టీ గురకుల విద్యాలయం సమీపంలో ఒర్రెపై నిర్మించిన వంతెన ప్రమాదాలకు నెలవుగా మారింది. నిత్యం వేలాది వాహనాల రాకపోకలతో ఈ రహదారి రద్దీగా ఉంటుంది. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరదనీరు ఒర్రె ద్వారా దిగువకు వెళ్తుంది. ఒర్రెపై నాలుగైదు దశబ్దాల కిందట చిన్నపాటి వంతెన నిర్మించారు. జాతీయ రహదారి విస్తరణ జరిగినా, వంతెన వెడల్పు మాత్రం పెంచడం లేదు. అసలే ఇరుకు, ఆపై ఇరువైపులా రక్షణ గోడలు లేకపోవడంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చే క్రమంలో వాహన చోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. గత డిసెంబర్ 31 కాళేశ్వరం నుంచి నిజామాబాద్ వైపు ఇసుకలోడ్‌తో వెళ్తున్న లారీ అదుపుతప్పి ఒర్రెలో పడింది. మూడు నెలల క్రితం వంతెనకు ఇరువైపులా జాతీయ రహదారి అధికారులు తాత్కాలికంగా రక్షణ గోడలు నిర్మించగా ఓ వైపు గోడ కుప్పకూలిపోయింది. సంబంధిత అధికారులు స్పందించి వంతెనను విస్తరించి, ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లా ఇసుక, టిప్పర్ కార్యవర్గం

జగిత్యాల, జనవరి 5 : జిల్లా కేంద్రంలో ఇసుక టిప్పర్ జిల్లా యజమానుల సంక్షేమ సంఘం ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. చెర్లకోల వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా లైశెట్టి శేఖర్, ఉపాధ్యక్షులుగా అన్నమనేని సతీశ్‌రావు, సంపంగి సతీశ్, సామిండ్ల చిరంజీవి, కార్యదర్శులుగా దుమ్మని సాహిత్, సంపంగి రవి, కోశాధికారిగా కందుల జితేందర్ రెడ్డి, ముఖ్య సలహాదారులుగా బక్కశెట్టి జగన్, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఎన్నికయ్యారు.

నేత్ర వైద్యశిబిరానికి స్పందన

మెట్‌పల్లి,జనవరి 5:పట్టణంలోని ఎస్సారెస్పీ క్యాంపులో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేత్ర వైద్యశిబిరానికి మంచి స్పందన లభించింది. రేకుర్తి కంటి దవాఖాన వైద్యులు కంటి సమస్యతో బాధపడుతున్న వారిని పరీక్షించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆంజనేయులు, వడ్డెపల్లి శ్రీనివాస్, శ్రీనివాసరావు, అరుణదీప్‌గౌడ్, పోలీస్ శ్రీనివాస్, ఆల్‌రౌండర్ గంగాధర్, ఇల్లెందుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇంటింటికీ రాములోరి అక్షింతలు

కొడిమ్యాల : నల్లగొండలో హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న గ్రామస్తులు

ధర్మపురి, జనవరి 5: ధర్మపురి పట్టణంలోని గోలివాడ, కుమ్మరి వాడ, సారగమ్మ వాడ లో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను శుక్రవారం ఇంటింటికీ అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ జక్కు పద్మారవీందర్, నాయకులు పిల్లి శ్రీనివాస్, కస్తూరి రాజన్న, సంగి ఆనంద్, రేనికుంట మనోహర్, తిర్మందాసు సత్యనారాయణ, ముత్యపు రమేశ్, సురేశ్, గణేశ్, సత్తయ్య భూమయ్య, శ్యాం, మాధవ్ ఉన్నారు.

జగిత్యాల టౌన్, జనవరి 5 : శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో రాముడి అక్షింతలను శుక్రవారం జిల్లా కేంద్రంలోని అరవిందనగర్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణికి అందించారు. ఊరేగింపుగా ఆమె శ్రీరాముని అక్షింతలను తీసుకెళ్లి వార్డులో ఇంటింటికీ అందించారు. డాక్టర్ శంకర్, అడ్వకేట్ సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, రామచంద్రం, విశ్వ హిందూపరిషత్ సభ్యులు, పాల్గొన్నారు.

మారుతీనగర్, జనవరి 5 : శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో మెట్‌పల్లి పట్టణంలో శుక్రవారం ఇంటింటికీ రాములోరి అక్షింతల పంపిణీ కొనసాగింది. మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత, శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, జనవరి 5 : కొడిమ్యాల మండల కేంద్రంతో పాటు పూడూర్, నమిలకొండ, నల్లగొండలో శ్రీరామ అక్షింతలను ట్రస్టు సభ్యులు పంపిణీ చేశారు. ఎంపీటీసీ సింధు-మహేందర్, నాయకులు తిరుపతి రెడ్డి, దేవేందర్, శోభన్, మల్లేశం, జగన్‌మోహన్‌రెడ్డి, మల్లేశం, చంద్రయ్య ఉన్నారు.

కోరుట్ల ఆర్టీసీ డిపోలో వన భోజనాలు

కోరుట్ల :వన భోజనాలు చేస్తున్న ఆర్టీసీ కార్మికులు

కోరుట్ల, జనవరి 5: పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలోని పచ్చిక మైదానంలో ఆర్టీసీ ఉద్యోగులు శుక్రవారం వనభోజనాలు చేశారు. ఈసందర్భంగా ఉద్యోగులందరూ ఆటపాటలు, నృత్యాలతో సందడి చేశారు. పోటీల్లో గెలుపొందిన ఉద్యోగులకు డిపో మేనేజర్ విజయమాధురి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఆఫీస్ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు, ప్రైవేట్ బస్ డ్రైవర్లు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

శబరిమలకు అయ్యప్పస్వాములు

కోరుట్ల, జనవరి 5: పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇరుముడి ధరించిన 100 మంది అయ్యప్ప స్వాములు ప్రైవేట్ వాహనాల్లో మణికంఠుడి దర్శనం కోసం శుక్రవారం శబరిమల క్షేత్రానికి బయలు దేరారు. ఇక్కడ గురుస్వాములు అంబటి శ్రీనివాస్, గట్ల శ్రీధర్, శ్రీనివాస్, తదితరులు దామోదర్ ఉన్నారు.

హుండీ లెక్కింపు

కొడిమ్యాల, జనవరి 5 : నల్లగొండ శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ హుండీ లెక్కింపు శుక్రవారం నిర్వహించగా రూ. 3 లక్షల 21 వేల 398 వచ్చినట్లు ఆలయ ఈవో మారుతి తెలిపారు. హుండీ లెక్కింపును దేవాదాయ శాఖ సహ కమిషనర్ చంద్రశేఖర్ పరిశీలించారు. ఆలయ చైర్మన్ చెన్నాడి సత్యానారాయణరావు, అర్చకులు తదితరులున్నారు.

క్రికెట్ టోర్నీ విజేతకు బహమతుల ప్రదానం

కోరుట్లలో విజేత జట్టుకు ట్రోఫీ అందిస్తున్న నిర్వాహకులు

కోరుట్ల, జనవరి 5: పట్టణంలోని డైమండ్ మైదానంలో ఫైట్ టూ డిపీట్ ఆధ్వర్యంలో నిర్వహించిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతకు శుక్రవారం నిర్వాహకులు ట్రోఫీ అందజేశారు. ఈ టోర్నీలో 30 జట్లు పాలుపంచుకోగా ఎం స్టార్ జట్టు విజేతగా, రాయల్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేత జట్టుకు ట్రోఫీతో పాటూ నగదు బహుమతి రూ. 22 వేలు, రన్నరప్ జట్టుకు రూ. 11 వేల నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ మహ్మద్ అబ్దుల్ బారి, పాలాస రవీందర్, మహేశ్, శరత్ రావు, కలికోట రాజు, బాలరాజు, షబ్బీర్, నిర్వాహకులు సూర్య, రవికిరణ్, ప్రవీణ్, ఎం స్టార్ జట్టు కెప్టెన్ అబ్దుల్ మోయిస్ పాల్గొన్నారు.

కోరుట్ల డెవలప్‌మెంట్ ఫోరంలో భాగస్వాములు కావాలి

కోరుట్లలో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఫోరం నాయకులు

కోరుట్ల, జనవరి 5: కోరుట్లలో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పురుడుపోసుకున్న కోరుట్ల డెవలప్‌మెంట్ ఫోరంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు చెన్న విశ్వనాథం, పేట భాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని సీ ప్రభాకర్ స్మారక గ్రంథాలయ ఆవరణలో ఫోరం సభ్యులతో కలిసి 'ఫోరంలో చేరండి పట్టణాభివృద్ధికి తోడ్పండి' కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫోరమ్ ప్రతినిధులు రుద్ర శ్రీనివాస్, పెద్ద దేవయ్య, విజయ్, రమేశ్, రంజిత్ కుమార్, రాంబాబు, లక్ష్మీకాంతం, సంజయ్, నగేశ్, అంజయ్య, తుకారాం పాల్గొన్నారు.

మల్యాల : గొల్లపల్లెలో ప్రజా పాలన కార్యక్రమం సరళిని పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి దేవసేన

కొనసాగుతున్న ప్రజాపాలన

ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కొనసాగుతున్నది. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి అభయహస్తం దరఖాస్తులను ప్రజల నుంచి అధికారులు స్వీకరించారు. నేటితో గడువు ముగియనుండడంతో అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

మెట్‌పల్లి, జనవరి 5: మెట్‌పల్లి పట్టణంలోని 25,26 వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ నర్సింగరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పెగడపల్లి, జనవరి 5: పెగడపల్లి మండలం బతికపల్లి, ఏడుమోటలపల్లి, దేవికొండ గ్రామాల్లో ప్రజలు అందజేసిన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్‌రావు, ఎంపీడీవో పుల్లయ్య, తహసీల్దార్ ఫారూఖ్, ఎంపీవో మహేందర్, సర్పంచులు శోభారాణి, రవినాయక్, భాగ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, సెర్ప్ సీసీలు, అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, జనవరి 5 : కోరుట్ల మండలంలోని సంగెంలో ఎంపీడీవో శ్రీనివాస్, గుంలాపూర్‌లో తహసీల్దార్ కిషన్ దరఖాస్తులను స్వీకరించారు.

మల్లాపూర్, జనవరి 5: మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్, సంగెం-శ్రీరాంపూర్, పాతదాంరాజ్‌పల్లి ప్రజాపాలన కార్యక్రమాలను నిర్వహించారు. ఎంపీడీవో రాజశ్రీనివాస్ ,తహసీల్దార్ పాల్గొన్నారు.

జగిత్యాల అర్బన్, జనవరి 5 : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఏడో రోజు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా 28,145 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలో 18,947, మున్సిపల్ పరిధిలో 9,198 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఏడు రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో 2,10,823 పట్టణ ప్రాంతాల్లో 72,665 దరఖాస్తులు మొత్తం 2,83,488 వచ్చినట్లు వెల్లడించారు.

సారంగాపూర్, జనవరి 5: బీర్‌పూర్, సారంగాపూర్ మండలాల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఇక్కడ ఎంపీపీ మసర్తి రమేశ్, బీర్‌పూర్ మండల ప్రత్యేకాధికారి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను పరిశీలించిన ఉమ్మడి జిల్లా అబ్జర్వర్

మల్యాల, జనవరి 5: గొల్లపల్లిలో నిర్వహిస్తున్న ప్రజాపాలనను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక పరిశీలకురాలు దేవసేన శుక్రవారం పరిశీలించారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ దివాకర, చొప్పదండి నియోజకవర్గ ప్రత్యేకాధికారి గూడూరు శ్రీనివాసరావు, మండల ప్రత్యేకాధికారి సురేశ్ కుమార్, ఎంపీడీవో వెంకటేశం, తహసీల్దార్ మునీందర్, ఎంపీవో వాసవి, సర్పంచ్ మోత్కు యాదమ్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల, జనవరి 5 : జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కుటుంబసభ్యుల మధ్య కేక్ కట్ చేశారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు విజయలక్ష్మి, నాయకులు, అధికారులు ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు.

పోలీస్ స్టేషన్లలో శ్రమదానం

సారంగాపూర్ పోలీస్‌స్టేషన్‌లో పరిసరాలను శుభ్రం చేస్తున్న పోలీసులు

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 5 : ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ సూచన మేరకు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో శుక్రవారం శ్రమదానం చేశారు. ఈ మేరకు జగిత్యాల పోలీస్ ప్రధాన కార్యాలయంతో పాటు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పోలీసు అధికారులు, సిబ్బంది పరిసరాలను శుభ్రపరిచారు. జగిత్యాల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సారంగాపూర్, జనవరి 5: సారంగాపూర్, బీర్‌పూర్ మండల కేంద్రాల్లోని పోలీస్‌స్టేషన్లలో శుక్రవారం శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాలను శుభ్రం చేసి స్టేషన్ వాతావరణం ఆహ్లాదకరంగా ఉండేలా చేశారు. సారంగాపూర్, బీర్‌పూర్ ఎస్ఐలు తిరుపతి, గౌతమ్‌పవార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మేడిపల్లి, జనవరి 5 : మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్యామ్‌రాజ్ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల : టీపస్ డైరీని ఆవిష్కరిస్తున్న నాయకులు

జగిత్యాల, జనవరి 5 : టీపస్ డైరీ, క్యాలెండర్‌ను మండల విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం ఆవిష్కరించారు. మండల విద్యాధికారి గాయత్రికి డైరీ అందజేశారు. ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నరేంద్రరావు, ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోనగిరి దేవ య్య, బోయినపల్లి ప్రసాద్‌రావు, ఆర్థిక కార్యదర్శి గడ్డం మహిపాల్‌రెడ్డి, జగిత్యాల రూరల్, అధ్యక్ష కార్యదర్శులు రఘునందన్, రజినీకాంత్, అర్బన్ అధ్యక్ష కార్యదర్శులు రాజేందర్, నాగమల్ల రమేశ్, అశోక్‌రావు, పిప్పరి శ్రీనివాస మూర్తి, తాటిపల్లి వేణుగోపాల్, అన్నదాస్ మురళి, మహేందర్, సంజయ్ తపాల్గొన్నారు.

మల్యాల, జనవరి 5: పురగిరి క్షత్రియ పెరిక సంఘ మండల క్యాలెండర్‌ను సీఐ కోటేశ్వర్ తన కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మల్యాల, పెగడపల్లి ఎస్సైలు కందుకూరి కుమార స్వామి, సతీశ్, సంఘ నాయకులు తిరుపతి, నల్లపు మల్లేశం పాల్గొన్నారు.